## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.19.09.2018.**

# గంజాయి అక్రమ రవాణా కేసులో ఆరుగురు నిందితులకు 10 సం॥ల జైలు మరియు రూ.1 లక్ష జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్‌లోనమోదైన **క్రైం నెం.345/ 2017 సెక్షన్ 8 (సి) రెడ్‌విత్ 20 (బి) (II) (సి) ఆఫ్ ఎన్.డి.పి.ఎస్. చట్టం** కేసులో నిందితులైని హైదరాబద్‌కు చెందిన 1) నేతుల షోభారాణి(40), 2) హబీబ్ అహమద్(52), 3) అబ్దుల్ ఖలీల్(28), 4) కెతావత్ భిక్షా(29), 5) గాలీబ్ బిన్ పైసల్(28), 6) వహీద్ ఖాన్(46)లపై ది.19.09.2018న మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టులో నేరం రుజువైనందున నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు రూ.1 లక్ష జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

విజయవాడ పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై కమీషనరేట్ పరిధిలో గంజాయిని అక్రమంగా తీసుకుని తరలిస్తున్న వారిపై విజయవాడ పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు చట్టవ్యతిరేఖమైన గంజాయిని తరలిస్తుండగా పటమట పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు గంజాయిని తరలిస్తున్న రెండు క్వాలీస్ వాహనాలు, దానిలో ప్రయాణిస్తున్న ఆరుగురు నిందితులను మరియు వారు తరలిస్తున్న 122.300 గ్రాముల గంజాయిని పట్టుకుని, నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి గంజాయి అక్రమ రవాణాపై సమాచారం అందుకున్న పటమట పోలీసులు ది.26.05.2017న రామవరప్పాడు రింగ్ సెటర్, సుభం కళ్యాణమండపం సమీపంలో పటమట ఇన్‌స్పెక్టర్ గారు వారి సిబ్బందితో వాహనాలు తనికీ చేయడం జరిగింది. ఈ క్రమంలో ఎపి09బిక్యూ 5373, టిఎస్12ఇడి4660 నెంబర్లుగల క్వాలీస్ కారులలో గన్నవరం వైపునుండి విజయవాడ అతివేగంగా వస్తున్న రెండు క్వాలీస్ వాహనాలను గుర్తించి పటమట ఇన్‌స్పెక్టర్ గారు వారి సిబ్బందితో ఆ రెండు వాహనాలను అపి తనిఖీలు చేయగా సదరు రెండు కార్ల డిక్కీలలో ప్లాస్టిక్ కవర్‌లతో కట్టిన 122.300 గ్రాముల గంజాయిని గుర్తించడం జరిగింది. విచారణలో విశాఖపట్నం మరియు అన్నవరం పరిసర ప్రాంతాలలో గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌లో గంజాయిని వివిధ ప్రాంతాలలో విక్రయించేందుకు వెళుతున్నట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో 1) నేతుల షోభారాణి(40), 2) హబీబ్ అహమద్(52), 3) అబ్దుల్ ఖలీల్(28), 4) కెతావత్ భిక్షా(29), 5) గాలీబ్ బిన్ పైసల్(28), 6) వహీద్ ఖాన్(46)లను అరెస్ట్ చేసి వారిపై **సెక్షన్ 8 (సి) రెడ్‌విత్ 20 (బి) (II) (సి) ఆఫ్ ఎన్.డి.పి.ఎస్. చట్టం క్రింద** కేసు నమోదు చేసి, గంజాయి కలిగిన వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ తరపున అడిషినల్ పిపి శ్రీమతి సుశీల గోపాల్ గారు వాదనలు వినిపించగా నిందితులైన 1) నేతుల షోభారాణి(40), 2) హబీబ్ అహమద్(52), 3) అబ్దుల్ ఖలీల్(28), 4) కెతావత్ భిక్షా(29), 5) గాలీబ్ బిన్ పైసల్(28), 6) వహీద్ ఖాన్(46)లపై నేరం రుజువు కావడంతో మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు జడ్జి శ్రీ బి.వి.సుబ్రమణ్యం గారు ది.19.9.18న నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

-- xx --